
కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతి ఉన్నత పాఠశాలలో మహనీయుల వేషధారణలో చిన్నారులు


ఎల్‌బీనగర్‌లో... బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి


చైతన్యపురి సాయినగర్‌లో.. కాంగ్రెస్ నేత మల్‌రెడ్డి రాంరెడ్డి


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో... టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు

గుండెల నిండా.. మువ్వన్నెల జెండా!

వాడవాడలా గణతంత్ర దినోత్సవం

ఎల్బీనగర్, మలక్‌పేట జోన్ల పరిధిలో గణతంత్ర దినోత్సవాన్ని వాడవాడలా ఘనంగా జరుపుకున్నారు. కాలనీ చౌరస్తాలు, అపార్టుమెంట్లు, పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి సంబురాలు జరుపుకున్నారు. ఉదయాన్నే విద్యార్థులు జాతీయ పతాకాలను చేతపట్టి 'వందేమాతరం, భారత మాతకు జై' అని నినాదాలు చేస్తూ పురవీధుల్లో ర్యాలీలు నిర్వహించారు. చిన్నారులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, ఝాన్సీలక్ష్మీబాయి, సుభాష్‌చంద్రబోస్ తదితర మహనీయుల వేషధారణలో అలరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం వక్తలు మాట్లాడుతూ, భారత రాజ్యాంగ అమలులోకి వచ్చిన ఈ రోజు మనందరికీ పండుగ రోజు అని అన్నారు. స్వేచ్ఛ, స్వాతంత్య్రం, సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తోందన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. - ఎల్బీనగర్/మలక్‌పేట జోన్ బృందం


అగ్రికల్చర్ కాలనీలో కార్పొరేటర్ సుజాతా నాయక్‌తో కలిసి పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


పతాకావిష్కరణ చేస్తున్న బీఎన్‌రెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి


జెండావిష్కరణలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న


నాగోలు జైపురి కాలనీలోని భాగ్య ఎన్‌క్లేవ్ అపార్టుమెంట్‌లో..


శ్రీనగర్ కాలనీలో.. గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డి తదితరులు


జండావిష్కరణ చేస్తున్న బీఆర్ఎస్ ఎల్‌బీనగర్ మాజీ ఇన్‌చార్జి కాచం సత్యనారాయణ


బండ్లగూడలో బీఆర్ఎస్ అధ్యక్షుడు తూర్పాటి చిరంజీవి ఆధ్వర్యంలో..


జీహెచ్ఎంసీ జోనల్ కార్యాలయంలో జడ్‌సీ పంకజ


దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో... చైర్మన్ గుండ మల్లయ్య


చైతన్యపురి హనుమాన్‌నగర్‌లో తెలంగాణ రెడ్డి జేఏసీ ఆధ్వర్యంలో..


రెడ్డిబస్తీలో.. బీజేపీ భాగ్యనగర జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి


హయత్‌నగర్ మెగాసిటీ పాఠశాలలో విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు


బైరామల్‌గూడ చౌరస్తాలో.. చంపాపేట కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి తదితరులు


ఆర్‌కే పురంలో.. జాతీయ జెండాకు వందనం చేస్తున్న దేప భాస్కర్‌రెడ్డి తదితరులు


అజంపురాలో కాంగ్రెస్ మైనారిటీ విభాగం నాయకుడు షేక్ అర్షద్


సలీంనగర్‌లో జైశ్రీరాం అండ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


ఐఎస్‌సదన్‌లో.. కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి


సైదాబాద్ జీపీ-2 కాలనీలో.. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న కార్పొరేటర్ అరుణా రవీందర్‌రెడ్డి


దిల్‌సుఖ్‌నగర్ నోబుల్ డిగ్రీ పీజీ కళాశాలలో... చైర్మన్ రాజేశ్వరరెడ్డి


పతాకావిష్కరణ చేసిన లింగోజిగూడ కార్పొరేటర్ దర్పెల్లి రాజశేఖర్‌రెడ్డి


మన్సూరాబాద్‌లో సీపీఐ రాష్ట్ర నాయకుడు రవీంద్రచారి, సుధాకర్


ఆర్‌కేపురం నారాయణ పాఠశాలలో..


మలక్‌పేట ట్రాఫిక్ పీఎస్‌లో జెండాను ఎగురవేసిన ఏసీపీ సత్యనారాయణ


సైదాబాద్ ఏపీఏయూ కాలనీలో... అధ్యక్షుడు విజయ్ భాస్కర్‌రెడ్డి


వనస్థలిపురం: వాసవి వనితా క్లబ్ ప్రశాంత్ నగర్ సభ్యుల ఆధ్వర్యంలో ...

శరీర దృఢత్వానికి వ్యాయామం అవసరం

లింగోజిగూడ: శరీర దృఢత్వానికి వ్యాయామం ఎంతో అవసరమని జాతీయ బాడీ బిల్డింగ్ పోటీల న్యాయనిర్ణేత దేవేందర్ అన్నారు.కర్మన్‌ఘాట్‌లోని కేవీఆర్ ఫిట్నెస్ జిమ్ 5వ వర్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రాణహిత, కామినేని ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంతో పాటు యువతకు 5కే రన్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో మొదటి, రెండో స్థానంలో నిలిచిన వారికి 6 నెలలు, 3వ స్థానంలో నిలిచిన వారికి 3 నెలల పాటు జిమ్‌లో ఉచిత శిక్షణ ఇస్తామంటూ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో యువసేన సంక్షేమ సంఘ వ్యవస్థాప అధ్యక్షుడు కొప్పుల వెంకట్ రమణ, నిర్వాహకులు నీరుడి అనూష, పల్సమ్ శ్రీనాథ్, ప్రవీణ్, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్ఆర్ కాలనీ కార్యవర్గం ఎన్నిక



మన్సూరాబాద్: హయత్‌నగర్ పరిధిలోని సీఎస్ఆర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా ముత్యాల రాజశేఖర్‌రావు, అధ్యక్షుడిగా మెంగ సత్తిపండు, ఉపాధ్యక్షుడిగా సుర్వి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా గుండెబోయిన లింగయ్యయాదవ్, కోశాధికారిగా పల్లె గోపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా సతీష్‌యాదవ్, నాగార్జున, రజినికాంత్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా సత్యనారాయణచారి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా యాదయ్య, శ్రీనివాస్‌గౌడ్, బాణాల రామాచారి, తీగల రమేష్, రాసమల్ల శ్రీనివాస్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి

లింగోజిగూడ :కాలనీలలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా పరిష్కరిస్తానని కార్పొరేటర్ కొప్పుల నవజీవన్ రెడ్డి అన్నారు. హయత్‌నగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీ డైరీని కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలోని పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు నర్సయ్య, నాయకులు కోట రవీందర్ రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


రాఘవేంద్ర కాలనీ డైరీని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పరిధిలోని భట్ట జ్ఞాన కోటయ్య జిల్లా పరిషత్ హైస్కూల్, పెడన, 1975-76 టెన్త్‌క్లాస్ బ్యాచ్ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఎల్‌బీనగర్ వాసవి శ్రీనిలయంలో జరిగిన కార్యక్రమంలో వర్ధమాన హీరో చేతన్ శ్రీను తదితరులు పాల్గొన్నారు. - సాక్షి, సిటీబ్యూరో

నేడు ఉచిత ఆరోగ్య శిబిరం

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రేష్ఠ శ్రీ కమలా ఆసుపత్రిలో ఈనెల 27న (నేడు) 'వెల్నెస్ ఫ్రీడమ్ క్యాంప్' పేరిట ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహిస్తామని ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ్ పెద్దిని తెలిపారు. క్యాంపులో లివర్ సంబంధిత వ్యాధులు, హైపటైటీస్, సిర్రోసిస్, డయాబెటిస్ వ్యాధులతో బాధపడే వారికి ఈ శిబిరం ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈసీజీ, జీఆర్‌బీఎస్, సీబీపీ వంటి పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించే ఈ శిబిరాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 89089 01188 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చన్నారు.

పవర్ లిఫ్టింగ్‌లో అక్షితరెడ్డికి కాంస్య పతకం



వనస్థలిపురం: ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో ఈ నెల 19 నుంచి 21 వరకు నిర్వహించే సౌత్ ఇండియా సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ (మెన్ అండ్ ఉమెన్) పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2023 పోటీల్లో ఎల్‌బీనగర్ కొత్తపేటకు చెందిన జనమోల్ల అక్షితరెడ్డి 75 కిలోల విభాగంలో తెలంగాణ తరపున కాంస్య పతకం గెలుపొందింది. అక్షితరెడ్డి పతకం గెలువడంపై తల్లిదండ్రులు భీంరెడ్డి, అరుణారెడ్డి, బంధువులు, స్నేహితులు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్‌లో ఆమె మరిన్ని పతకాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

వనస్థలిపురం: వనస్థలిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు, చెట్ల కొమ్మల నరికివేత కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు దిగువ తెలిపిన ప్రాంతాలలో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ ఒక ప్రకటనలో తెలిపారు.

- **జెడ్పీ రోడ్డు ఫీడర్ పరిధిలో...**
  టీచర్స్ కాలనీ ఫేజ్ 3,4, ఊర్మిళానగర్, జయకృష్ణ ఎన్‌క్లేవ్, ద్వారకానగర్, విశ్వేశ్వరాయ ఇంజినీర్స్ కాలనీ, రెడ్డి హిల్స్, అగ్రికల్చర్ కాలనీ, సప్తగిరి హిల్స్.
- **హస్తినాపురం ఫీడర్ పరిధిలో...**
  హస్తినాపురం సౌత్, పద్మావతినగర్ కాలనీ, షిర్డీసాయినగర్, వెంకటేశ్వర కాలనీ, హస్తినాపురం సెంట్రల్, లక్ష్మీనర్సింహపురం, టీచర్స్ కాలనీ ఫేజ్-4, డీఆర్‌డీల్ కాలనీ.
- **చైతన్యనగర్ ఫీడర్ పరిధిలో...**
  చైతన్యనగర్ ఫేజ్ 1, 2, 3, సాగర్ కాంప్లెక్స్, శ్రీపురం కాలనీ, విజ్ఞాన్‌పురి కాలనీ.
- **టీచర్స్ కాలనీ ఫీడర్ పరిధిలో...**
  చైతన్యనగర్ ఫేజ్ 2, 3, టీచర్స్ కాలనీ ఫేజ్ 1, 2, 3, 4, విశ్వేశ్వరాయ ఇంజినీర్స్ కాలనీ, శ్రీపురం కాలనీ, విజ్ఞాన్‌పురి కాలనీ.
- **బీఎన్‌రెడ్డినగర్ ఫీడర్ పరిధిలో...**
  బీఎన్‌రెడ్డినగర్, ఎస్‌కేడీనగర్, శ్రీరాంనగర్ కాలనీ పార్ట్.
- **సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ ఫీడర్ పరిధిలో...**
  సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ, వైదేహినగర్ పార్ట్.
- **బాలాజీనగర్ ఫీడర్ పరిధిలో...**
  ఆటో స్టాండ్, శ్రీరాంనగర్ పార్ట్, సాగర్ హైవే (బీఎన్‌రెడ్డి సిగ్నల్ నుంచి టీవీఎస్ షోరూం), బాలాజీనగర్, నాగార్జునకాలనీ, సాయిరాం నగర్ కాలనీ పార్ట్, క్రిస్టియన్ కాలనీ, హస్తినాపురం ఈస్ట్, రాజిరెడ్డి నగర్, వెంకటరమణ కాలనీ పార్ట్, హెచ్ఎస్ఆర్ అపార్ట్‌మెంట్స్, జీఎస్ఆర్ ఫంక్షన్‌హాలు.
- **ఎన్జీవోస్ కాలనీ ఫీడర్ పరిధిలో...**
  ఎన్జీవోస్ కాలనీ, ఆర్ఎస్ఎస్ గ్రౌండ్, వివేకానంద పార్క్, రెడ్ వాటర్ ట్యాంక్, ఈ సేవా కేంద్రం పరిసర ప్రాంతాలు.

రక్తదానం

సైదాబాద్: రక్తదానం చేయడం ద్వారా ఇతరుల ప్రాణాలను కాపాడొచ్చని తెలంగాణ స్వాభిమాన్ పరిషత్ తెలంగాణ కన్వీనర్ వినయ్ కిషోర్ యాదవ్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా సైదాబాద్‌లో శుక్రవారం పరిషత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్‌చందర్జీ, సైదాబాద్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణా రవీందర్‌రెడ్డి, వీరేంద్రబాబు యాదవ్, పరిషత్ సభ్యులు ప్రభాకర్, వెంకటేష్, వినోద్, బాల్‌రాజ్, బషీర్, మహీందర్ పాల్గొన్నారు.

గీతా జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు ప్రారంభం

లింగోజిగూడ: శ్రీసర్వ సౌభాగ్య దేవీత్రయ గీత జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు కర్మన్‌ఘాట్ శ్రీలక్ష్మి కన్వెన్షన్‌లో శుక్రవారం ప్రారంభమయ్యాయి. మహోత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఓంకార నామ ప్రణవ పతాకావిష్కరణ, గోపూజ నిర్వహించారు. నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు సూరిశెట్టి శ్రీనివాసులు, సూరిశెట్టి సురేష్ మూరుకుంట్ల అరవింద్ శర్మ, శశిధర్, జూలూరు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

మలక్‌పేట: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మూసారంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మూసారంబాగ్ శాలివాహన హాస్పిటల్‌లో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాలు పేదలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సతీష్ బొలిశెట్టి రోగులకు పరీక్షలు చేసి తగు సూచనలు చేశారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పార్వతి, దాసరి జయప్రకాశ్, భూలోకరావు, రవీందర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, మహేష్ పాల్గొన్నారు.

ఆనందచారికి సత్కారం


కేంద్ర ప్రభుత్వ పురస్కారం పద్మశ్రీకి ఎంపికైన కుర్మగూడ వాసి డాక్టర్ ఎ. వేలు ఆనందచారిని సత్కరిస్తున్న మాజీ కార్పొరేటర్ సహదేవ్‌యాదవ్ - చంచల్‌గూడ

కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ దాడి

మలక్‌పేట: కల్తీ నెయ్యి తయారీ కేంద్రంపై సౌత్ ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసిన ఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జయంత్ తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడుకు చెందిన ఈశ్వర్(50) మూసారంబాగ్ శాలివాహననగర్‌లోని వాంబే క్వార్టర్స్ సమీపంలో 2015 నుంచి నెయ్యి తయారు కేంద్రాన్ని నిర్వహిస్తున్నాడు. ఇడ్లీ, దోశ పిండిని కూడా తయారు చేసి విక్రయిస్తున్నాడు. అతను కల్తీ నెయ్యి తయారు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందుకున్న సౌత్‌ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం రాత్రి దాడి చేశారు. కల్తీ నెయ్యి, గడువు ముగిసిన నెయ్యి ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఈశ్వర్‌ను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం మలక్‌పేట పోలీసులకు అప్పగించగా.. పరీక్షల నిమిత్తం కల్తీ నెయ్యిని ఫుడ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు. ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రిపోర్ట్ ఆధారంగా కేసు నమోదు చేస్తామని పోలీసులు తెలిపారు.